మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగుళాంబ గద్వాల /నారాయణపేట

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పకడ్బందీగా నిర్వహించాలి...



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకురాలు ఉషారాణి

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా రాష్ట్ర పరిశీలకురాలు మాసబ్ ట్యాంక్ ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఏ.ఉషారాణి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల రాష్ట్ర పరిశీలకులుగా ఏ.ఉషారాణిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా మంగళవారం కల్వకుర్తి మండల విద్యాధికారి కార్యాలయంలో డీఈఓ గోవిందరాజులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ వివరాలను డీఈఓతో అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి తప్పులకు తావు లేకుండా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సినియార్టీ, ఖాళీల జాబితా ఆన్‌లైన్‌లో ప్రదర్శించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ఉండాలన్నారు. ఉపాధ్యాయుల అభ్యంతరాలను ఉపాధ్యాయుల నుంచి స్వీకరించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయుల కోసం మెడికల్ బోర్డు ద్వారా అందించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఉండాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ టీచర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మన ఊరు - మన బడి కార్యక్రమ ప్రారంభోత్సవాలను నిర్వహించే వివరాలను డీఈఓతో అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాధికారి బాసునాయక్, వెంకటేశ్వర శెట్టి, సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని అభినందించిన మంత్రి



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 31 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా దూలపల్లికి చెందిన చిన్నారి వర్షిణి ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చి కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థినిని అభినందించారు. మంత్రి మాట్లాడుతూ చిన్నారి వర్షిణి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ సూచనల మేరకు క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిన్నారి వర్షిణి తండ్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 24వ వార్డు (రామయ్యబౌలి)కి చెందిన బిఆర్ఎస్ పార్టీ 24వ వార్డు అధ్యక్షుడు హమీద్ షేక్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను రాష్ట్రఎక్సైజ్‌శాఖమంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ హైద్రాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ నిజాంపాషా, మున్సిపల్ 24వ వార్డు (రామయ్యబౌలి)కి చెందిన టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నూరుల్లా, యూత్ ప్రెసిడెంట్ అబిద్ మోహినుద్దిన్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మంత్రి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని తయ్యబ్‌నగర్‌కు చెందిన మొహ్మద్ అహ్మద్ మోహి నుద్దిన్ తండ్రి మహ్మద్ ఖాజావుద్దిన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. మంగళవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హైద్రాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడికి చెక్కును అందజేశారు.

### సర్పంచ్‌లతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆత్మీయ సమావేశం



మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లతో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం హైద్రాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో హన్వాడ, మహబూబనగర్ రూరల్, అర్బన్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పనులపై చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సీఎం కెసిఆర్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖల ద్వారా అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా సర్పంచ్‌లు బాధ్యత తీసుకోవాలని మంత్రి సందర్భంగా పిలుపునిచ్చారు.

## మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

### ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త:** మైనార్టీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మైనార్టీలు కోరిన అభివృద్ధి పనులకు త్వరలో సీఎం కేసీఆర్ చేత ప్రకటన చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల ముస్లింల కోసం కేటాయించిన భూమిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించేందుకు ముస్లిం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ముస్లిం మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3 ఎకరాల 13 గుంటల భూమిలో హజ్ హౌజ్, షాదిఖానా, ఈద్గాల నిర్మాణానికి ప్రాథమికంగా తయారు చేసిన నమూనా చిత్రాలు, ఎస్టిమెట్ కాపీలను మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యేకు అందజేశారు. మైనార్టీల అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మైనార్టీ సోదరులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ఇసాక్, పఠాన్ అబ్దుల్లా ఖాన్, జైనులబుద్దిన్, ఖాజా అమీర్ అహ్మద్, ముబీన్ అహ్మద్ ఖాన్, మహమూద్ అలీ, హాజీ, అనీస్, అహ్మెద్ ఖాన్, హమీద్, నసీర్, అష్రాఫ్, గౌస్ పాషా తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారికి పోడు భూముల పట్టాలు..



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 31 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి పోడు భూముల పట్టాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పోడు భూములపై నిర్వహించిన జిల్లాస్థాయి కమిటి సమావేశంలో పోడుభూముల పట్టాలకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులతో కలిసి అన్ని దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్న దరఖాస్తుదారులకు పోడు భూముల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని చత్రునాయక్, డిఎఫ్ఓ సత్యనారాయణ, ఆర్డీఓ అనిల్‌కుమార్, హన్వాడ జడ్పీటిసి విజయనిర్మల, రాజాపూర్ జడ్పీటిసి మోహన్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

### అనాథ పిల్లల భద్రత ప్రభుత్వం చూసుకుంటుంది

కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన పిల్లల ఆలనా, పాలన వారి భద్రత ప్రభుత్వం చూసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిపోయి సంరక్షకుల సంరక్షణలో పెరుగుతున్న పిల్లలతో, వారి సంరక్షకులతో సమావేశమయ్యారు. కోవిడ్ మహమ్మారి కారణంగా జిల్లాలో సుమారు 14 మంది పిల్లలు వారి తల్లిదండ్రులను కోల్పోగా, ప్రభుత్వం వారికి ప్రతినెల రూ. 4 వేల చొప్పున స్పాన్సర్‌షిప్ ఇస్తున్నదని, దాన్ని జాగ్రత్తగా వాడుకోవాలని ఆయన కోరారు. కొంత మంది పిల్లలు హోమ్‌లో ఉన్నారని తెలుసుకుని హోం నిర్వాహకులు వారిని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రతి మూడు నెలలకోసారి జిల్లా కలెక్టర్‌ను కలుసుకునే అవకాశాన్ని కల్పిస్తామని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ సందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సిడబ్ల్యుసి చైర్మన్ నయీముద్దిన్, జిల్లా సంక్షేమ అధికారిణి జరినబేగం, బిఆర్‌బి కో ఆర్డినేటర్ వెంకటమ్మ, సభ్యులు గన్నోజు చంద్రశేఖర్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి నర్మద తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు..!

- పల్లెల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం
- గతంలో సమస్యలకు నిలయాలుగా ఉండే
- తెలంగాణలో తండాలకు మహర్దశ
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాందాస్‌తండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల



గెగ్యతండాలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



భూత్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త:** స్వరాష్ట్రంలో పల్లెల్లు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని, గతంలో అపరి శుభ్రతతో ఉండేవని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. భూత్పూర్ మండలంలో శేర్పల్లి(హెచ్) గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీభవన నిర్మాణానికి, రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీలో 1వ వార్డులో గెగ్యతండా నుంచి వసరాం తండా వరకు రూ.1.32కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రాందాస్ తండాలోని సిద్ధయ్యపల్లి రోడ్డునుంచి నల్లగుట్ట తండా,రాందాస్ తండారోడ్డు వరకు రూ.1. 90కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం భూత్పూర్ మండలం తాటికొండలో రూ.20 లక్షల నిధులతో నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గెగ్యాతండాలో బీజేపీనాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే పల్లెలు బాగుపడ్డాయని, రోడ్లు, పల్లెప్రకృతి వనాలు, పంచాయతీకి ఒక ట్రాక్టర్, వైకుంఠధామాలు, ఇంటింటికీ భగీరథ జలాలు నర్సరీలతో గ్రామల రూపురేఖలు మారిపోయాయన్నారు. కరెంట్ , నీళ్ల కష్టాలు తీరి ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. గతంలో అపరిశుభ్రతతో ఊర్లకు ఊర్లే జ్వరాలు వ్యాపించి మంచం పట్టేవని , నేడు పారిశుధ్యం మెరుగైనదన్నారు. హరితహారం, నర్సరీలు, ప్రకృతి వనాలతో పల్లెల్లో ఆహ్లాద కర వాతావరణం ఏర్పడిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజు, మనుమోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ ఎంపిపి పదవికి రాజీనామా..



రాజీనామా చేసిన ఎంపిపి కాంతమ్మ

**మిడ్జిల్,జనవరి 31 ప్రభాతవార్త :** ఒక పార్టీ నుండి గెలిచి ఎంపిపి పదవి చేపట్టి ఆ తర్వాత అధికార పార్టీలో చేరి అనంతరం సొంత గూటికిచేరిన మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల నియోజకవర్గం, మిడ్జిల్ మండల పరిషత్ అధ్యక్షురాలు కాంతమ్మ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. వివరాల్లోకి వెళితే మిడ్జిల్ మండలంలో 9 ఎంపిటిసి స్థానాలకుగాను 4 కాంగ్రెస్, 4 టిఆర్ఎస్, ఒక స్థానంలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. ఎస్సీ జనరల్‌కు రిజర్వు చేసిన ఎంపిపి స్థానానికి బిజెపి ఎంపిటిసికి వైస్ ఎంపిపి పదవిచ్చి ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎంపిపిగా కాంతమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మండలం అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీలో చేరాలని సన్నిహితుల ఒత్తిడి రావడంతో ఆమె బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. తనకు అధికారపార్టీలో సరైన ప్రాధాన్యత లేదని ఆరోపణలు చేస్తూ ఆరు నెలల క్రితం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మళ్లీ ఏ సమస్యలు తలెత్తాయో కాని కాంతమ్మ జిల్లా పరిషత్ కార్యాలయానికి సోమవారం చేరుకుని తన రాజీనామా పత్రాన్ని జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతికి అందజేశారు. ఎంపిపి రాజీనామా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రభాతవార్త వివరణ కోరగా తన పదవికి రాజీనామా చేసింది నిజమేనని తాను ఈ విషయంపై ఏమి మాట్లాడలేనని తెలిపారు. కాగా ఎస్సీ రిజర్వ్ స్థానం వాడ్యాల ఎంపిటిసిగా గెలుపొందిన సుదర్శన్‌కు ఎంపిపిగా అవకాశం వస్తుందని ప్రచారం జోరుగా సాగుతుంది.

# నమోవెంకటేశ.. నమోతిరుమలేశ..



- మన్యంకొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- కోటకద్ర నుండి గుట్టపైకి స్వామివారు
- భక్తిపారవశ్యంతో పులకించిన కోటకద్ర
- తరలివస్తున్న భక్తులు



**దేవరకద్ర,జనవరి 31 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటే శ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవస్థానం సమీపంలోని కోటకద్రలో ఉన్న అళహరి వంశీయుల ఇంటి వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్దఎత్తున స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. సన్నాయి వాయిద్యాలు, పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణల మధ్య స్వామి వారి ఊరేగింపు ముందుకు కదిలింది. గ్రామ పురవీధుల గూండా స్వామి వారిని శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ ఊరేగింపుకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అడగడుగున నీరాజనాలు పలికారు. మహిళల బొడ్డెమ్మలు,భక్తుల కోలాటాలు, భజనలు చేస్తు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. దీంతో కోటకద్ర భక్తిపారవశ్యంతో పులకించి పోయింది. పల్లకిలో స్వామివారు కాగడాల వెలుతురులో ధగధగ మెరిసిపోతు భక్తుల పూజలు అందుకొన్నారు. కోటకద్ర నుండి స్వామివారిని 6కిలోమీటర్ల దూరంలో ఉన్న మన్యంకొండ గుట్టపైకి తీసుకెళ్ళి ప్రత్యేక పూజల నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు,ప్రధానపూజారులు రాజేశ్, నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,పూజారులు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణాలంకరణలో స్వామివారి దర్శనం..

బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారిని వివిధ రకరకాల బంగారు ఆభరణాలు,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గర్బగుడిలో స్వర్ణాలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. హారతి దీపాల వెలుతురులో కనిపించిన స్వామివారి సుందర దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండ దిగువకొండ,తేరుమైదానం వద్ద వివిధ రకాల తినుబండారాలు,ఆటవస్తువులు,వంట వస్తువుల దుకాణాలు వెలిశాయి. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవస్తానాన్ని రంగురంగుల విధ్యుత్‌భల్బుల అలంకరించారు. దేవ స్థానం స్టేజి వద్ద నున్న ఆర్చిని కూడ విధ్యుత్‌భల్బు లతో అలంకరించారు. ఘాటురోడ్డులో రాత్రి వేళ భక్తుల ఇబ్బందులు కలుగకుండా లైట్లను ఏర్పాట్లు చేశారు.

# గ్రామీణ స్థాయిలోనే ప్రజలకు వైద్య సేవలు..

### తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగానికి పెద్దపీట :అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం



వైద్యసేవలపై డా. స్రవంతితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఇటిక్యాల,జనవరి 31 ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయిలోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో రూ. 16 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ఎమ్మెల్యే అబ్రహం హాజరై ప్రారంభించారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 10 లక్షలతో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర పాలనలో గ్రామాలలోని ప్రజలకు సరైన వైద్య సేవలు అందించలేదని మండల కేంద్రం, తాలూకా కేంద్రం, జిల్లా కేంద్రం, కర్నూలు, హైదరాబాద్‌కు వెళ్లి వైద్య సేవలు పొందేవారని వీరిలో కొంతమంది ప్రాణాలు మధ్యలోనే కోల్పోయే వారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలలోనే పల్లె దవాఖానాలు నిర్మించి అందులో డాక్టర్లు, వైద్య సిబ్బందిని నియమించి గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలకు మధ్యలో ఉండే అలంపూర్ చౌరస్తాలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందని అందులో ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్యసేవలు అందించే వీలు కలుగుతుందన్నారు. అంతేకాక అంధత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాలు గ్రామాలలో కొనసాగుతున్నాయని అర్హులైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు అందించబడతాయన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా తయారు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ స్రవంతి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పలత, ఎఎన్ఎంలు విద్యావతి,లక్ష్మి, మాజీ ఎంపిపి నాగన్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గుమ్మగోవర్ధన్, ఎంపిటిసి రాముడు,సర్పంచ్‌లు గోవర్ధన్‌రెడ్డి,రాముడు,బారాసా పార్టీ నాయకులు వెంకటన్న, చంద్రగౌడ్, సూరి, నడిపెన్న, తిరుమలరెడ్డి, సోలన్న, మధుగౌడ్, రామకృష్ణగౌడ్, ప్రేమ్‌కుమార్, సుంకన్న, దాసు, శాలిభాష, సంజన్న, వెంకట్రాముడు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# గుండెకు పోటు..!

- మూడు పదుల వయస్సులోనే ముంచుకొస్తున్న ముప్పు
- పెరుగుతున్న ఛాతినొప్పి మరణాలు
- ఆరోగ్యవంతులకు సైతం అర్ధాంతరంగా ముగుస్తున్న ఆయుష్షు
- ఇటీవలే ఉమ్మడి జిల్లాలో 15కుపైగా గుండెపోటు మరణాలు
- వ్యాయామం, వాకింగ్, ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి
- ఆల్కహాల్, పొగాకుకు దూరంగా ఉండాలంటున్న వైద్యులు



గుండెపోటు..ఈ మధ్య కాలంలో అందరినీ ఆందోళనకు గురిచేస్తున్న పదం. గత కొంతకాలంగా ఖచ్చితంగా చెప్పాలంటే కొవిడ్ అనంతరం ఈ వ్యాధి ఎప్పుడు.. ఎవరిని...ఎక్కడ.. ఎలా కబలిస్తుందో తెలియని పరిస్థితి. గతంలో ఆరుపదుల వయస్సు దాటితే తప్పా గుండె సంబంధ వ్యాధులపై భయపడేవారు కాదు. కానీ ఇప్పుడు ఎవరినీ కదిలించినా మొన్న అలా జరిగి..నిన్న అలా జరిగింది అంటూ తమ బంధువులు, కుటుంబ సభ్యులు హృదయ సంబంధ వ్యాధుల బారినపడిన సంఘటనలే చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గత రెండు నెలలుగా 15కు పైగా గుండె సంబంధ వ్యాధులతో మరణించారంటే వ్యాధి తీవ్రతను ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అందులో కేవలం 40ఏండ్ల లోపు ఉండడం ఆందోళన కలిగిస్తున్న విషయం.

మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి31,ప్రభాతవార్త

### ముందుగానే పసిగట్టవచ్చా..

గుండెలో మంట అనిపిస్తే గ్యాస్ సమస్య అనుకుని చాలా మంది లైట్ తీసుకుంటారు. గ్యాస్ మందులు ఉపయోగిస్తుంటారు. ఇలాంటి హెచ్చరికలు ముందుగానే వస్తున్నా పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యం చేయడం వల్లే గుండె జబ్బు, గుండెపోటుతో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని కార్డియాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. అయితే అందరిలో గుండెపోటు లక్షణాలు కనిపించకపోవచ్చు. జబ్బు తీవ్రత పెరిగితేనే లక్షణాలు బయటపడతాయి. సాధారణ పరీక్షలతో గుండె జబ్బులను తెలుసుకోవచ్చు. ప్రతి ఒక్కరూ ఏడాది ఒక్కసారైన ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండెకు రక్తం సరఫరా జరిగే రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టినా, కొవ్వు కారణంగా అది మూసుకుపోయినా గుండె పోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

### ఇవీ తప్పనిసరి చేయాల్సి నవి..

- రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి
- కనీసం రోజులో 30నిమిషాలు నడక ఉండాలి
- పొగాకు ఉత్పత్తులు తీసుకోవద్దు, తాగొద్దు. తద్వారా హైబీపీ, డయాబెటిక్, హృదయ సంబంధ వ్యాధుల సమస్యలు తగ్గుతాయి
- ఆల్కహాల్ అస్సలు తీసుకోవద్దు

యువతలో గుండెపోటుకు కారణాలు

- అధికఒత్తిడి,ధూమపానం,కొవ్వు అధికంగా ఉండే ఆహారం తీసు కోవడం,వ్యాయామం లేకపోవడం,ఆల్కహాల్,ఇతరవ్యసనాలు,ఊబకాయం,కుటుంబ చరిత్ర ఇవీ ప్రధానంగా యువతలో -మిగతా2లో..

## వనపర్తి జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందాల్ పవర్..

### కొమురభీం అసిఫాబాద్ జిల్లాకు షేక్‌యాస్మిన్ భాష బదిలీ..



నూతన కలెక్టర్‌గా తేజస్ నందాల్ పవర్



అసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయిన వనపర్తి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,జనవరి 31 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకలెక్టర్‌గా మహబూబ్‌నగర్ అదనపుకలెక్టర్ తేజస్ నందాల్‌పవర్ నియమితులయ్యారు. ఎన్నికల వేళ జిల్లా కలెక్టర్‌లను రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున బదిలీలు చేసింది. అందులో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ గా ప్రస్తుతం పని చేస్తున్న షేక్‌యాస్మిన్ బాష కొమురభీం అసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. బుధవారం లేదా గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందాల్ పవర్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా జి రవి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



సూర్యాపేటకు బదిలీ అయిన మహబూబ్‌నగర్ కలెక్టర్ వెంకటరావు



నూతన కలెక్టర్‌గా జి.రవి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 31,ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇద్దరు కలెక్టర్లు బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకట్రావు సూర్యాపేట కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్‌కు నూతన కలెక్టర్‌గా 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన జి రవి నియమితులయ్యారు.

# మంత్రి కెటిఆర్ హామీకి ఐదు సంవత్సరాలు పూర్తి

**● బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**గద్వాల టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిజెపి పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్ మాట్లాడారు. 2018 డిసెంబర్ 31నగద్వాల పర్యటనలో భాగంగా అప్పటికి, ఇప్పటికి చేనేత జౌళిశాఖ మంత్రిగా కొనసాగుతున్న కెటిఆర్ గద్వాల హ్యాండ్లూమ్ పార్కు డెవలప్‌మెంట్ కొరకు తక్షణమే రూ. 14 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పి ఇప్పటికీ నయాపైసా కూడా విడుదల చేయకపోవడం విడ్డూరమన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న డికె అరుణమ్మ గద్వాల నడిగడ్డ ప్రాంతానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత పరిశ్రమను అభివృద్ధి పథంలో నడిపేందుకు చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు ముందు చూపుతో అప్పటి ప్రభుత్వం చొరవతో 50 ఎకరాల భూమిని హ్యాండ్లూమ్ పార్కుగా ప్రకటించడం జరిగింది. ఈ పార్కుకు గద్వాల పర్యటనకు వచ్చిన చేనేత జౌళిశాఖమంత్రి కెటిఆర్ గద్వాల హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధి కోసం తక్షణం రూ. 14 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించి దాదాపు అయిదు సంవత్సరాలు పూర్తయినా గాని కెటిఆర్ హామీకి ఊసేలేదన్నారు. ఇటువంటి ఉచితహామీలు ఇస్తూ చేనేత కార్మికులను యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చేనేత పరిశ్రమను ఇంకా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు చేనేత కార్మికులు అభ్యున్నతి కొరకు పాటుపడాల్సిందిగా డిమాండ్ చేశారు. మా నాయకురాలు డికె అరుణమ్మ చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు నేత కార్మికుల పొట్టనింపే దిశగా ఆలోచించి హ్యాండ్లూమ్ పార్కు కొరకు భూమిని ప్రకటిస్తే ఇప్పుడు ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే అనుచరులుగా పేరుగాంచిన నాయకులు ఆ భూమిలో మట్టిని అమ్ముకుని వారి పొట్ట నింపుకుని చేనేత కార్మికులకు ఆ భూమి ఎందుకు పనికి రాకుండా పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు నెమలి కంతి రామాంజనేయులు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన క్యాదర్శి భారతి, మల్దకల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రాజశేఖర్‌రెడ్డి, బిజెవైఎం టౌన్ ప్రెసిడెంట్ ఎంకె ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులకు ఘనంగా సన్మానం



ఆర్టీసీ ఉద్యోగులను సన్మానిస్తున్న మార్కెట్ చైర్మన్ రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్

**వనపర్తి టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల్లో అనేక సంవత్సరాలు సేవలు అందించిన కెఎస్ గౌడ్, శారద, డ్రైవర్ వెంకటన్న ,రాధమ్మ పదవి బాధ్యతలు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందిన సందర్భంగా వనపర్తి ఆర్టీసీ డిపోలో జరిగినటువంటి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఎదుగుదలకు ఆర్టీసీ సంస్థకు గొప్ప సేవలు అందించినటువంటి వారి సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎం రమేశ్వరి, టీటీఐ కంతరెడ్డి, కౌన్సిలర్ ఉంగరం తిరుమల్, డా. గౌడ్ క్రాంతిగౌడ్, శివగౌడ్, గోవింద్ గౌడ్, వెంకటేషగౌడ్, వినయ్‌గౌడ్, చలపతిరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, జనవరి 31 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని కార్తిక్ న్యూరో సెంటర్‌లో చికిత్స పొందుతున్న దేవరకద్ర మండల మాజీ యంపీపీ ఈవివి గోపాల్‌ను సోమవారం రాత్రి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా గోపాల్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే అసుపత్రికి వెళ్ళి గోపాల్‌ను పరామర్శించారు.

## భారీగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు



పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

**జడ్చర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణం విజయ్‌నగర్ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ గుడిసెలో భారీగా లక్షల విలువైన పేలుడు పదార్థాలు ఉన్నాయన్న సమాచారంతో మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా సుమారు పది లక్షల విలువైన పేలుడు పదార్థాలు పట్టుబడ్డాయని, ఇందులో 2500ల విలువైన డిటోనేటర్స్, 3750 జిలెటిన్స్ పట్టుబడడంతో స్థానికంగ కలకలం రేగింది. వడ్డెబాలయ్యకు చెందిన గుడిసెలో రాజేష్ అనే వ్యక్తికి కంప్రెషర్ అనుమతి ఉండడంతో గుట్టల్లో పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకున్నట్లు పోలీసులు గుర్తించి పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## విద్యార్థులు ఎన్ని అడ్డంకులొచ్చినా లక్ష్యాన్ని వీడొద్దు

**◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి, సర్పంచ్ జ్యోతి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ జ్యోతి

**కెటిదొడ్డి, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిన్నె పాఠశాలలో బాలికలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. నేనేకా గ్లోబల్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ వారి సహకారంతో ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు మూడు నెలలకు సరిపడా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి, బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి హాజరై బాలికలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ ప్రతి బాలిక వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకుని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల చదువుపై శ్రద్ధ పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రతి బాలిక చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని కోరారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే వాళ్ల ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఈ ప్రయాణంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా లక్ష్యాలను వీడొద్దని సూచించారు. గమ్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ప్రయాణించే వారు గొప్ప విజయం సాధిస్తారని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. విద్యార్థులు భవిష్యత్తులో తమవంతుగా సమాజానికి తిరిగి ఇవ్వడం నేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా బాలికలు తమ తల్లిదండ్రులతో పాటు గురువుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. బాలికలకు మూడు నెలలకు సరిపడా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మనోరమ, జడ్పీటిసి రాజశేఖర్, ఎంపిటిసి గీత, న్యాయవాది వరలక్ష్మి దేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, ప్రిన్స్ సంస్థ అధ్యక్షుడు గిరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్, మహిళా నాయకురాలుపద్మాతి, రాధమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, యుగంధర్‌గౌడ్, కురుమన్న, ఆంజనేయులు, ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



**దేవరకద్ర, జనవరి 31 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం అప్పంపల్లిలో మంగళవారం తహశీల్దార్ శివరాజ్, యంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ అశోక్‌రెడ్డి, యంపీటీసీ మనోహర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శిసాయి మమత, వైద్యాధికారులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపి సిబ్బంది, విఆర్ఎ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇటిక్యాల, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొగలిరావల్ చెరువు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడంతో పూర్తిగా అందులోన వస్తువులు, నగదు రూపాయలు మొత్తం కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం మండల బిజెపి పార్టీ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కెకెరెడ్డి, బిజవైఎం ఉపాధ్యక్షులు కిశోర్, ప్రధాన కార్యదర్శి బిసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులుయుగంధర్, శేఖర్, నరేష్, మల్లికార్జున్, కొండన్న పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్‌ను దొంగలించిన దొంగలు



ధ్వంసం చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి నీరు సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రాత్రి విద్యుత్ సరఫరా అయ్యే వైర్‌ను తొలగించి దొంగలు ట్రాన్స్‌ఫార్మర్‌ను క్రిందకు దింపి ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్‌ను దొంగలించారు. గ్రామస్తులు విషయాన్ని విద్యుత్ ఏఈ ఫణీంద్రకు సమాచారమివ్వడంతో సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చేస్తామన్నారు.

## గీత కార్మికులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ అందించాలి : జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్**



గౌడ సంఘం సభలో మాట్లాడుతున్న జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్

**ఖిల్లాఘణపురం, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ గౌడ సంఘం జిల్లా నాయకులు విచ్చేసి గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాసులు గౌడ్, జై గౌడ అధ్యక్షులు పలుస శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి ముద్దు బిడ్డ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించి ఎక్స్‌గ్రేషియాను రూ. 5లక్షల నుండి 10లక్షల పెంచాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి గీత కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. గౌడ జాతి కులస్థులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. గౌడ కులస్థులకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన గౌడ కులస్థ గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మండల పరిధిలోని గ్రామాల గౌడ సంఘం నూతన ప్రతినిధులుగా అధ్యక్ష కార్యదర్శులు వరుసగా పర్వతాపూర్ స్వామిగౌడ్ మల్లేష్‌గౌడ్, మామిడిమాడ మాడ రవీందర్‌గౌడ్, రాజుగౌడ్, అప్పారెడ్డి పల్లి మల్లగౌడ్, రవిగౌడ్, అల్లమాయిపల్లి గోవర్ధన గౌడ్, రవీందర్ గౌడ్, ఆగారం మల్లేష్ గౌడ్, కృష్ణ గౌడ్, కమలుద్దీన్‌పూర్ యాదయ్య గౌడ్‌చ నరేందర్ గౌడ్, అంతయపల్లి నరసింహులు గౌడ్, శ్రీనివాసులు గౌడ్, వెంకటంపల్లి సోమన్ గౌడ్, దుర్వాసుల గౌడ్, జగ్గాయపల్లి వెంకటేష్ గౌడ్, కురుమూర్తి గౌడ్, సూరాయపల్లి సత్యనారాయణ గౌడ్, పరమేష్‌గౌడ్, ఉప్పరపల్లి శ్రీనివాసులు గౌడ్, వెంకట్‌రాములు, మానాజిపేట అశోక్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, మల్కాపూర్ నరసింహులు గౌడ్, సురేష్ గౌడ్, మహ్మద్ హుస్సేన్‌పల్లి యాదయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, జల్లా ఘణపురం ఎల్లాగౌడ్, వెంకటేష్ గౌడ్ తదితర ఎంపికైన గౌడ సంఘం ప్రతినిధులు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచులు మన్నెంగౌడ్, కృష్ణయ్యగౌడ్, మాసయ్యగౌడ్, నాగేంద్రగౌడ్, శ్రీనివాసులు గౌడ్, గౌడ సంఘం నాయకులు ఆంజనేయులుగౌడ్, రామకృష్ణ గౌడ్, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



**గండీడ్, జనవరి 31 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది అందరు సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వంటి అద్దాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితలాలు, ఎంపిడిఓ ఉపేంద్రరెడ్డి, డాక్టరు, సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన మలికేడి యాదయ్య సోమవారం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపి మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా... మంగళవారం ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మహేష్, హుస్సేన్, శశికాంత్, రవితేజ, జగన్, వెంకటయ్య, శేఖర్, షరీఫ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**వనపర్తి టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి అనుకూల జీవనశైలి అనేకలాంశంపై ఎస్ఎఫ్‌డీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు స్వామి పాల్గొని ప్రకృతి, జీవన విధానాలు, వాటి పరిణామాలు విద్యార్థులకు అర్థం చేయించి పర్యావరణాన్ని పరిరక్షించుకునే ఆవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కొరకు ఆలోచించి సమాజంలో ఆలోచింపజేయాలని తెలిపారు. లేకుంటే భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలు చవిచూడాల్సి వస్తుందని దాన్ని నుండి మనందరం బయట పడాలంటే ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండి ప్రకృతి అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. పర్యావరణ వేత్తలు సూచిస్తున్నటిని మనందరం పాటించి ఈ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అదే విధంగా ప్రకృతి అనుకూల జీవన విధానాన్ని ఏర్పాటు చేసుకొని జీవించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి, జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ భవిత, నగర కార్యదర్శి బాలకృష్ణ, వంశీ, కేదరనాథ్, ప్రణిత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రాజాపూర్, జనవరి 31 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎంపిపి సుశీల రమేష్, జడ్పీటిసి మోహన్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న వారిలో పి. లక్ష్మి తిరుమలాపూర్ రూ. 41,500, బి. ఉమారాణి ఖానాపూర్ రూ. 31,000, బి. భాగ్యలక్ష్మి రంగారెడ్డిగూడ రూ. 1,50,000, పి. నీలమ్మ చెన్నవెల్లి రూ. 8500 మొత్తం రూ 3,06,000 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి నరహరి, మండలఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, ఎంపిడిఓ లక్ష్మిదేవి, ఖానా పూర్ శేఖర్, ఖానాపూర్ సాయిరాం, ఖానాపూర్ లింగం పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలి



మిషన్ భగీరథ ఎస్ఈ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

**వనపర్తి టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ స్కీం కార్మికుల వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 11లేదా 60ని చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మిషన్ భగీరథ పథకం ఎస్ఈ ని వనపర్తి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే ఎస్ఎస్ఆర్ రేట్లు 18000 ఉండగా కంపెనీలు కార్మికులకు రూ. 8,500నుండి రూ. 12వేల లోపు జీతం ఇస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం 20% బోనస్ ఇవ్వాలని అన్నారు. రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. లైన్మెన్‌లకు ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. 15కిమీ ఒక లైన్మెన్‌ను నియమించాలన్నారు. కార్మికులకు అవసరమైన పరికరాలు సమకూర్చాలన్నారు. 8గంటల పని దినం, ఏడాదిలో 15 రోజులు జీతంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సకాలంలో జీతాలుఇవ్వాలని, కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ ప్రభుత్వం జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయు నాయకులు రఘు, రాజు, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటిసి



కంటి వెలుగును ప్రారంభిస్తున్న జడ్పీటిసి, ఎంపిపి

**మూసాపేట, జనవరి 31 ప్రభాతవార్త :** మూసపేట మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర మంగళవారం ఎంపిపి గుపని కళావతి కొండయ్య, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ అంధత్వ నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం రెండో విడత కంటి వెలుగు కార్య క్రమం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. నిరుపేదల కంటి చూపుకు వైద్యం అందే విధంగా ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చిందని ప్రతి ఒక్కరు కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సామాన్యుడికి అందు బాటులో వైద్యంఅందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులేస్తుందని తెలిపారు. పేదల కోసం ఇంత మంచి పథకం తీసుకొచ్చినందుకు ముఖ్య మంత్రి కెసిఆర్‌కు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మూసపేట మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గుపని కళావతి కొండయ్య, తహసిల్దార్ మంజుల, ఎంపిఓ సరోజ, సిహెచ్‌ఓ జైపాల్, డా. ప్రవళిక, మండల రైతుబంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు కొండయ్య, మండల కో ఆప్షన్ జమీర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ శెట్టి, చంద్రశేఖర్, ఉపసర్పంచ్‌లు తాజుద్దిన్, కోట్లరవి, వార్డు మెంబర్లు నారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

## పాఠశాలల తలుపులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు



**వెల్దండ, జనవరి31 ప్రభాతవార్త:** విద్యా బుద్ధులు నేర్పుతున్న పాఠశాలపై గుర్తు తెలియని దుండగులు తలుపులు పగులగొట్టిన సం ఘటన మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 10వ తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియాలు బోధించే గదుల తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ధ్వంసం చేశారని, గతంలో కూడా 9వ తరగతి గది తలుపులతో పాటు బెంచీలను ధ్వంసం చేసి బడి గంటను దొంగలించినట్లు తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## మార్కెట్ యార్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ధరూర్ వైస్ ఎంపిపి



**గద్వాల టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** గద్వాల మార్కెట్ యార్డుకు నూతనంగా చైర్మన్‌గా నియామకం అయిన పచ్చర్ల శ్రీధర్ గౌడ్‌కు ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మార్కెట్ యార్డు కార్యాలయంలో శాలువాతో సత్క రించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మా రెడ్డి, మాణిక్యరెడ్డి, నర్సింహులుగౌడ్, పెద్దొడ్డి రాముడు, బి. విజయ్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.

## కొట్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**వెల్దండ, జనవరి31 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన దేశమోని రంగయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పోనుగోటి రవీందర్‌రావు పరామర్శించి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు 9 రకాల నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో భూత్కూరిమల్లేష్, కొప్పు వెంకటయ్య, బోగరాజు అర్జున్, కదారి వీరేందర్, నరసింహ, సహదేవ్, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**రాజాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** పోడు భూముల సమస్యల కోసం ప్రభుత్వం అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని రాజాపూర్ జడ్పీటిసి సభ్యులు మోహన్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో పోడు భూముల సమావేశంలో పోడు భూముల కమిటీ మెంబర్‌గా పాల్గొనడం జరిగిందని తెలిపారు. పోడు భూముల సమస్య గురించి కలెక్టర్‌తో సమావేశం జరిగిందని, ఈ కమిటికి ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటూ పోడు భూముల సమస్యల గురించి కలెక్టర్ సమక్షంలో చర్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు సమావేశమవుతూ పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని జడ్పీటిసి మోహన్‌నాయక్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు జిరాక్స్ డబ్బాలో మంటలు

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ప్రక్కన గల ఉన్న జిరాక్స్‌డబ్బాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉదయం డబ్బా తెరిచి చూసే సరికి పొగలు వస్తుండటంతో షెట్టర్‌ను పూర్తిగా తెరియగానే మంటలు వ్యాప్తి చెందుతుండటంతో ప్రక్క వారి సహాయంతో మంటలను ఆర్పారు. కొద్దిసేపు ఆలస్యమైతే ఆ డబ్బాతో పాటు ప్రక్కనున్న డబ్బాలకు కూడా మంటలు వ్యాప్తి చెందే ప్రమాదం నెలకొని ఉండేదన్నారు. దీంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వయో వృద్ధుల సంక్షేమం శాఖ ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఇందిరనగర్ కాలనీకి చెందిన వినోద్ కుమార్‌కు మంజూరైన రూ.1లక్ష, వెల్దండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన కృష్ణకు మంజూరైన రూ.50వేలు, వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తాండకు చెందిన లింబ్యకు మంజూరైన రూ.50వేల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ కొండూరి గోవర్ధన్, డీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి తదితరులు ఉన్నారు.

## కులంతార వివాహాల లబ్ధిదారులకు చెక్కులు అందజేత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త:** కులంతార వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.2,50లక్షల చొప్పున అందిస్తున్న చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిన కంటి వెలుగు

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా కంటి వెలుగు మారిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ పరిధిలోని 6వ వార్డులో సిలార్‌పల్లిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కౌన్సిలర్ విజయలక్ష్మీతోకలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడ్మ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 4 రోజులు కంటి పరీక్ష శిబిరం ఇక్కడే నిర్వహిస్తామని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆత్రితకుమార్, నాయకులు సిద్ధప్ప, సూరి, వెంకటయ్య, సుదర్శన్, కంటి వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి ఫోటో వీడియో గ్రాఫర్స్ తాలూకా కమిటీ ఎన్నిక

**కల్వకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఫోటో వీడియో గ్రాఫర్స్ తాలూకా కమిటీ ఎన్నికలు నిర్వహించగా రంగినేని రవికుమార్, వల్లభ శ్రీనులు పాల్గొన్నారు. ఎన్నికల్లో రంగినేని రవికుమార్ భారీ ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఫోటో వీడియో గ్రాఫర్ల ఐక్యతే తమ ధ్యేయంగా పనిచేస్తానని రవికుమార్ తెలిపారు. తాలూకా కమిటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు నేతాజీగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటన్న, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, కోశాధికారి చెన్నకేశవులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రమౌళి, కొల్లాపూర్ కట్ట శ్రీను, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్‌గౌడ్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ సాధిక్‌బాయ్, సర్వర్, వాహెద్, వంశీకృష్ణ,గౌస్,జామ్ శ్రీను,హుస్సేన్,ఫయాజ్,ముజీబ్, యాదగిరి, రమేష్, రామకృష్ణ, అలీ, ఇర్ఫాన్ సిద్దిక్ తదితరులు ఉన్నారు.

## అందత్వ నివారణకే కంటి వెలుగు

**పెబ్బేరు, జనవరి 31 ప్రభాతవార్త:** అందత్వ నివారణకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి అన్నారు. మంగళవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో 3వ వార్డులోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని కాలనీ ప్రజలు ప్రతి ఒక్కరు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, సువర్ణ వెంకటరాములు, సుమతి ఎల్లయ్య యాదవ్, మేనేజర్ గణేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, అక్కల జ్యోతి మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు వైద్యశిబిరాలు

**పెబ్బేరు, జనవరి31 ప్రభాతవార్త:** గ్రామాల్లో పశువైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో జాతీయ సువా పథకం కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం జనుంపల్లి, పెంచికలపాడు, ఈర్లదిన్నె గ్రామాలలో నిర్వహించారు. జనుంపల్లి, పెంచికల పాడు, ఈర్లదిన్నె గ్రామాలలో సర్పంచులు రాజవర్దన్ రెడ్డి, గోవింద నాయుడు, పద్మమ్మ, ఎంపీటీసీ సునీత రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతు బంధుఅధ్యక్షుడు సత్యారెడ్డి హాజరై పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 489 పశువులకు ఉచిత ఆరోగ్య గర్భ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని పశువైద్యాధికారి మాధవి తెలిపారు. ఈ కార్యక్రమాలకు జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.వెంకటేశ్వర్ రెడ్డి, యూనివర్సిటీ ప్రొఫెసర్లు వెంకటరమణ. అనిల్, రవి, గోపాలకృష్ణ, స్రవంతి, తిరుపతి జయశ్రీ, మండల పశు వైద్యాధికారి మాధవి కుమార్, డా.ఆంజనేయులు, డా.రమేష్, డా.మల్లేష్, డా.ఉదయ్ కుమార్ రెడ్డి, డా.శ్రీకర్ రెడ్డి,జేవీఓ కొండన్న, వెటర్నరీ అసిస్టెంట్ కరుణాకర్,ఆఫీస్‌సబ్ ఆర్డినేట్ రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## దళితులకు ఆలయ ప్రవేశం

**లింగాల, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా దళితులను శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రవేశం మంగళవారం చేయించారు. కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారి సీతారాంనాయక్, ఏఎఎస్ఐ శ్రీనివాసులు అధ్యక్షతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలు అనే భావన లేకుండా అందరం సమానంగా ఉంటూ దళితులను ఎవరు కూడా చిన్నచూపు చూడరాదని కోరారు. బడి దగ్గర అంటరాని వివక్షతకు గురి కాకూడదని అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. అనంతరం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం దళితులనుఆలయ ప్రవేశంచేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**గండీడ్, జనవరి 31 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని పగిడాల గ్రామంలో మంగళవారం ఆరేళ్లబాబు మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న బుయ్యని మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గండీడ్ గ్రామంలో మోరా కిష్టయ్య అనారోగ్యంతో మరణించడంతో బిఎంఆర్ వారి కుటుంబ సభ్యులకు తక్షణమే రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో డిఎంఆర్ సభ్యులు ఇజాజ్‌పాషా, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, శేఖర్‌గౌడ్,బోరు కృష్ణయ్య, వెంకటయ్య, గంగయ్య,బచ్చయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
31ఎంబిఎస్ఆర్ 26,27: ఆర్థిక సాయం చేసిన డిసిసిబి చైర్మన్

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**లింగాల, జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రామావత్ వెంకటేష్ ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతదేహాన్ని తన సొంత గ్రామానికి తీసుకు రావడంతో విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, నాయకులు, కార్యకర్తలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 5 వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**గద్వాల టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 3వ తేదీన జరగబోయే తెలంగాణ రాష్ట్ర శీతాకాల బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని డిమాండ్‌తో పిడిఎస్‌యు గద్వాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా గద్వాల జిల్లా కేంద్రంలోని పిడిఎస యు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హలీమ్‌పాషా, హరీష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మేడిపండు వలే తయారైందని స్కూల్‌స్థాయి నుండి స్థాయి యూనివర్సిటీ స్థాయి వరకు మౌలిక సదుపాయాలు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది లేకవిద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. స్కూల్, కాలేజీల్లో, గురుకులాల్లో బాసర ట్రిపుల్ ఐటిలో చదివే విద్యార్థులకు విషపూరితమైన భోజనం అందించడం ద్వారా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఈరాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు.వెంటనే రాష్ట్ర బడ్జె ట్‌లో 30శాతం నిధులు కేటాయించి స్కూల్‌స్థాయి వారికి మౌలిక సదుపాయాలు, నూతన భవ నాలు, ఫీజు రియాంబర్స్ మెంట్, మెస్ కాస్మొటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచా లని చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.అదే విధంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు ఈశ్వరు, కరెప్ప పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

**దేవరకద్ర, జనవరి 31 ప్రభాతవార్త:** దేవరకద్రలో మృతి చెందిన నర్వ శ్రీనివాస్‌రెడ్డి తల్లి అనంతమ్మ కుటుంబ సభ్యులను మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కొడుకు నర్వ శ్రీనివాస్‌రెడ్డిని అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోపన్‌పల్లిలో:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో మంగళవారం మృతి చెందిన సీమ్మయ్యగౌడ్ కుటుంబ సభ్యులను కూడా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. మృతుడి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో పేదవాడికి ప్రగతి ఫలాలు

- తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేస్తాం
- బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదు
- బీజేపీ సీనియర్ నాయకులు రావుల రవీంద్రనాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడతున్న బీజేపీ సీనియర్ నాయకులు రావుల రవీంద్రనాథ్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం, జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎద్దుల రాజవర్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బీజేపీ జెండాను ఎగురవేసి జిల్లా కార్యవర్గ సమీక్ష సమావేశాన్ని ప్రారంభించారు. జిల్లాలోని బీజేపీ పార్టీ కార్యక్రమాలు ముఖ్య మండల స్థాయి నాయకులు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రవీంద్ర నాథ్ రెడ్డి విచ్చేసి కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రతి పేదవాడికి ప్రగతి ఫలాలు అందుతున్నాయని ఆకాంక్షించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలని సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తుందని అన్నారు. దేశంలో మోదీ ప్రవేశపెడుతున్న పథకాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజావ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీకి భంగపాటు తప్పదని అన్నారు. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో కేంద్రంలోని మోదీ ప్రతి నిరుపేద కుటుంబానికి సభ్యులకు ఒక్కొరక్కరికి రేషన్ బియ్యం అందిస్తున్నారని అన్నారు. పేదవ ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండే విధంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు ఎరువుల ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలు సైనికుల పంచాయితీ ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. రైతు వేదిక భవనాలకు కేంద్ర నిధులు సమకూరుస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం కోసం సీఎం కేసీఆర్ చిత్రపటాలను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. గ్రామ పంచాయితీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం పంపిస్తుందని తెలిపారు.సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజానీకం గుణపాఠం చెబుతుందని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత నిధులుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలను బీజేపీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి కేంద్రం ఇన్చార్జీలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ విస్తారక్ బుడ్డన్న, జింకల క్రిష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామన్ గౌడ్ మాధవరెడ్డి, జిల్లా సంస్థగత ప్రదాన కార్యదర్శి అరవింద్, అసెంబ్లీ ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి ఆశన్న, జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షుడు గోపి నాయక్, మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మండల ఇంచార్జీ శ్రీశైలం, మండల ప్రదాన కార్యదర్శి ఆంజనేయులు, శివశంకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిపి



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి

**ధరూర్, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పేర్ గ్రామంలో రైతు వేదికలో రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపిపి నజీమున్నిసాబేగం పరిశీలించారు. కంటి వెలుగు శిబిరంలో వృద్ధులు కంటి అద్దాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. చాలా మంది పేదలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, అయితే ఆర్థిక స్థోమత లేక కంటి పరీక్షలు చేయించుకోలేక, కంటి అద్దాలు సమకూర్చుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముందస్తు ఆలోచనతో పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగించేందుకు దేశంలో ఎక్కడలేని విధంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు తమ అమూల్యమైన సమయం వెచ్చించి పేద ప్రజల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. సీఎం కెసిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో మొదటి విడత కంటివెలుగు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దాదాపు ఒక కోటి 50 మంది ఈ పరీక్షలను నిర్వహించడం జరిగింది. వీరిలో 50 లక్షల మంది కంటి అద్దాలను అందజేయడం జరిగింది. అదేవిధంగా రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దూరదృష్టితో ఆలోచించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎంతో మంది రేచీకటి సమస్యలతో కంటి సమస్యలతో బాధపడుతున్నారన్న విషయాన్ని గ్రహించి సరైన చూపులేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. 80శాతం మంది కంటి వెలుగు కంటి సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని గ్రహించి కెసిఆర్ ప్రభుత్వం తరపున వీరికి మంచి ఉచిత వైద్యం అందించాలని 2018 ఆగస్టు 15న కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, రెండో విడత కంటి వెలుగు జనవరి 18న ఖమ్మంలో సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. అవసరమైతే చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని వెల్లడించారు. 100 రోజులపాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాకీర్, ఎంపిడిఓ జబ్బార్, ధరూర్ మండల బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు ఉమర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పకడ్బందీగా నిర్వహించాలి

### - రాష్ట్ర పరిశీలకురాలు ఉషారాణి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకురాలు ఉషారాణి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి31 ప్రభాతవార్త:** టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా రాష్ట్ర పరిశీలకురాలు మాసబ్ ట్యాంక్ ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఏ.ఉషారాణి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల రాష్ట్ర పరిశీలకులుగా ఏ.ఉషారాణిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ డీఈఓస కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ వివరాలను డీఈఓతో అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి తప్పులకు తావు లేకుండా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సినియార్టీ, ఖాళీల జాబితా ఆన్‌లైన్‌లో ప్రదర్శించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ఉండాలన్నారు. ఉపాధ్యాయుల అభ్యంతరాలను ఉపాధ్యాయుల నుంచి స్వీకరించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయుల కోసం మెడికల్ బోర్డు ద్వారా అందించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఉండాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఏజేన్సీ, నాన్ ఏజేన్సీ టీచర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మన ఊరు - మన బడి కార్యక్రమ ప్రారంభోత్సవాలను నిర్వహించే వివరాలను డీఈఓతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏసీ రాజశేఖర్‌రావు, సెక్టోరల్ అధికారి వెంకటయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సీనియర్ అసిస్టెంట్ రవియాదవ్, సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై రభస

- బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ



బీజేపీ బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం



బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య వివాదానికి కారణమైన ఇసుక టిప్పర్

**ఖిల్లాఘణపురం, జనవరి 31 ప్రభాతవార్త:** మండల తహసిల్దార్ కార్యాలయంలో అక్రమ ఇసుక రవాణాపై బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ రభస జరగడంతో ఒక్కసారిగా కార్యాలయంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది ఇసుకను తరలి స్తున్న టిప్పర్‌ను బీజేపీ నాయకులు అడ్డుకున్నారు.బీజేపీ జిల్లా కార్యవర్గం సమావేశం అనంతరం జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ వర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక అక్రమ రవాణాపై తహసిల్దార్ వివరణ అడుగుతుండగా బీఆర్ఎస్ నాయకులు చేరుకోని ఇసుక వాహనాలను ఆపడానికి మీకేమీ హక్కు ఉంది అంటూ బీజేపీ నాయకులపై బూతు దండకం చదువుతు దౌర్జన్యానికి దిగారు. మండల తహసిల్దార్ ముందే బీఆర్ఎస్ నాయకులు మాటలతో దాడి చేయడంతో బీజేపీ నాయకులు అవక్కయ్యారు. తహసిల్దార్ ముందే గొడవ కావడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్దన్ రెడ్డి అక్రమ ఇసుక రవాణాపై తహసిల్దార్‌ను నిలదీశారు. ఇరు పార్టీల నాయకులు తోసుకోవడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది అధికార పార్టీ నాయకుల ఆగడాలపై బీజేపీ నాయకులు తీవ్ర నిం´సన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు గూండాల వ్యవహరించారని అన్నారు. మండల బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయి పదజాలం వినియోగించడంబాధాకరమని బీజేపీ నాయకులుపేర్కొన్నారు. అక్రమ ఇసుకతరలింపుకుఅధికారులఅండదండలుఉన్నాయని పేర్కొన్నారు.

## దహన సంస్కారాలకు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

**పెద్దమందడి, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని స్కూల్ తాండా గ్రామపంచాయితీ పరిధిలోని గడ్డంరాములు తాండాకు చెందిన గిరిజన వ్యక్తి పాత్లావత్ రాములు ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. పేద కుటుంబం కావడంతో ఆ గ్రామ సర్పంచ్ కుమారుడు వెంకటేష్ నాయక్, ఎంపీపీ మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన రూ.5వేలు పంపించారు. సర్పంచ్ తనయుడు వెంకటేష్ నాయక్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

**వీపనగండ్ల, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన కటారి కృష్ణయ్య (50) అనే వ్యక్తి తప్పిపోవడంతో అతని భార్య కటారి చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐరామన్‌గౌడ్ తెలిపారు.మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఇంటిను ఇతర ప్రాంతాలకు వెళ్లాడని తప్పి పోయిన వ్యక్తి దగ్గర ఫోన్ కూడా లేకపోవడంతో సమాచారం తెలియడం లేదని కేసునమోదు చేసిదర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేసిన అడ్డాకుల భాష పండితులు

**అడ్డాకుల, జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషపండిత ఐక్య సంఘాల పోరాట కార్యాచరణలో భాగంగా మంగళవారం నుండి 9,10 తరగతులకు తెలుగు, హిందీ బోధనను బహిష్కరిస్తున్నట్లు భాష పండితులు ప్రదానోపాధ్యాయులు ఉమాపతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. భాష పండితులు మాట్లాడుతూ 6,7,8 తరగతులు మాత్రమే బోధిస్తామని 9,10 తరగతులు బోధించమని అన్నారు. బాష పండితులకు జరిగే అన్యాయాన్ని గుర్తించి ఇప్పుడు జరిగే బదిలీలలో ప్రమోషన్లలోనే, అప్గ్రేడేషన్ చేసి న్యాయం చేయాలని కోరుతూ, కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం సత్వరమే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. 2017 ప్రపంచ మహాసభల ద్వారా ఇచ్చిన మాటకు కట్టుబడి న్యాయం చేయాలని కోరుతున్నట్లు ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి ముఖ్యమంత్రికి చేరే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. పండితులు బలరాంగౌడ్, చిన్నయ్య,రాకేష్, సూర్యప్రకాస్, అంజలయ్య గౌడ్, జుర్రు నారాయణ పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

**వనపర్తి టౌన్, జనవరి31 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని 22వ వార్డు వెంగళరావు కాలనీకి చెందిన భావన రెడ్డి బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థికి ఆర్థిక సమస్య ఉందని తెలుసుకొని అవార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మెన్ కోట్ల శిరీష రవి భావన రెడ్డి ఇంటికి వెళ్లి రూ.5వేల ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో ఉన్నత చదువు చదవాలని ఆమె చదువుకు ఎలాంటి అవసరమైన తనకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకటిక సమస్యలపై మంత్రికి వినతి

**గండీడ్, జనవరి 31 ప్రభాతవార్త:** ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆరెకటికల సమస్యలపై అదే విధంగా ప్రతి మటన్ షాపు నడిపే ఆరెకటికలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ఇప్పటివరకు ఎలాంటి ఆధునీకరణ పరికరాలు ఇవ్వలేదని మంత్రికి వివరించారు. వ్యాపారం నిమిత్తం వారికిబ్యాంకుల ద్వారా రుణాలుఅందజేయాలని ఆరెకటిక జాతీయ సంరక్ష నేత కార్ ప్రేమ్‌లాల్‌జీ మంత్రికి వివరించారు. మంత్రిశ్రీనివాస్‌గౌడ్ ఆరెకటికలకుప్రభుత్వం ద్వారా అంచెలంచెలుగా ఆదుకుంటామని ప్రతి ఒక్క ఆరెకటికలు మాంసం అమ్మే వారికే ప్రభుత్వం గొర్రెలను మాంసం వారికి విక్రయిస్తుందని ఇలాంటి అపోహాలు నమ్మవద్దని వారు ఆరెకటికలు ఆరోగ్యవంతమైన మాంసాన్ని ప్రజలకు అందిస్తున్నారని తప్పకుండా న్యాయం చేస్తానని ప్రభుత్వ పరంగా ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.రాష్ట్ర అరెకటిక సంఘం అధ్యక్షులు బందులాల్‌జీ, ప్రధాన కార్యదర్శి మోహన్‌లాల్‌జీ, కోశాధికారి దశరథ్‌జీ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయ అభివృద్ధికి కేంద్ర సహకారం అందించండి



బండి సంజయ్‌ను కలిసి దేవస్థానం చైర్మన్ ఈఓ

**అలంపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర, నవబ్రహ్మ ఆలయాల అభివృద్ధికి కేంద్ర పురాతత్వ శాఖ వారినుండి సహకారం అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరుతూ దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ పురందర్‌కుమార్ హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున బండి సంజయ్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు పర్యాటకుల తాకిడి అధికమైందన్నారు. ఆలయాలను దర్శించుకున్న భక్తులకు అన్నదానం చేసేందుకు దేవస్థానం దగ్గర తగిన ఆర్థిక వనరులు, దాతల సహకారం ఉన్నప్పటికి, అక్కడ భక్తుల సంఖ్యకు తగ్గట్లు అన్నదాన భవన నిర్మాణానికి తగిన స్థలాన్ని ఇచ్చేందుకు కేంద్ర పురాతత్వశాఖ అధికారులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎంపి నిధుల నుండి దేవస్థానం ప్రాంగణంలో రెండు హైమాక్స్ లైట్లు ఇచ్చినప్పటికి ఈ లైట్లు ఇక్కడ పెట్టేందుకు కేంద్ర పురాతత్వం శాఖ అధికారులు అభ్యంతరం చెబుతున్నారని బండి సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆలయంలో అన్నదాన సత్ర నిర్మాణానికి అలాగే ఇతరత్రా నిర్మాణాలకు అవసరమైన స్థలం ఉన్నప్పటికి, ఇక్కడ కేంద్ర పురాతత్వ శాఖ నిబంధనలు అభివృద్ధి పనులకు అడ్డు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కరఘాట్ ముందున్న ఖాళీ స్థలంలో అన్నదాన భవన సత్ర నిర్మాణానికి అనువైన స్థలం ఉందన్నారు. ఈ స్థలంలో భవన నిర్మాణం జరిగితే ప్రతిరోజు 500ల నుండి 600ల మందికి అన్నదానం చేసేందుకు దేవస్థానం దాతలు సిద్దంగా ఉన్నారని తెలియజేశారు. ఖాళీగా పిచ్చి మొక్కలతో పెరిగిన ఈ స్థలాన్ని దేవాదాయ శాఖకు అప్పగిస్తే అక్కడ పురాతత్వ శాఖ నిబంధనలకు అనుగుణంగానే అధునాతనమైన పరిజ్ఞానంతో తాత్కాలిక షెడ్డు నిర్మాణం చేసి భక్త యాత్రికుల ఆకలి దప్పికలు తీరుస్తామని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం బాల బ్రహ్మేశ్వరస్వామి వారి ఆలయం తరహాలో మిగిలిన ఎనిమిది ఆలయాలు (నవబ్రహ్మాలయాలు) దేవాదాయ శాఖకు అప్పజెబితే అక్కడ కూడా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి వారి ఆల యం తరహాలో అర్చకులు సిబ్బందిని ఏర్పాటు చేసి నిత్యపూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక శోభను తీసు కొస్తామని బండి సంజయ్‌ను కోరారు. అలంపూర్ ఆలయాల అభివృద్ధికి ఇటు స్థానికులు, అటు రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు దాతలందరు కూడా సిద్దంగా ఉన్నప్పటికి కేవలం పురాతత్వ శాఖ నిబంధనలు అడ్డు తగులుతున్న కారణంగా ఈ ఆలయాలు భక్త యాత్రికుల సౌకర్యాల లేమికి గురవుతూ అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కర్ణాటక ఇతర కొన్ని రాష్ట్రాల్లో కేంద్ర పురాతత్వ శాఖ పరిధిలో ఉన్న కొన్ని ఆలయాలకు నిబంధనలో సడలింపు ఇచ్చిన విధంగా అలంపురం ఆలయాన్ని కూడా కేంద్ర పురాతత్వ శాఖ నిబంధనల నుండి కొన్ని సడలింపులు ఇచ్చి ఆలయ అభివృద్ధికి, స్థానికంగా ఉన్న చిరువ్యాపారుల జీవనాధారానికి సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ పాల్గొన్నారు.